తులు హితులు పౌరాణికులు వైణికులు గాయకులు గణికులు నాదిగాఁ గలనిఖిల
నియోగిజనంబులు బలసి కొలువ మణిమయాస్థానమధ్యభద్రాసనంబున సుధర్మాసీ
నుం డగుసునాసీరునందంబున నందంబుగాఁ గొలువుండి యప్పుడు. 12

సీ. శతలేఖినీపద్యసంధానపారీణు, ఘటికాశతగ్రంథకరణధుర్యు
నాశుప్రబంధబంధాభిజ్ఞు నోష్ఠ్యనిరోష్ఠ్యజ్ఞు నచలజిహ్వోక్తినిపుణుఁ
దక్షుబహుభాషావితానజ్ఞు బహుపద్య, సాధితన్యస్తాక్షరీధురీణు
నేకసంస్కృతచిత్రశ్లోకభాషాకృత్యు, చతురనోష్ఠ్యనిరోష్ఠ్యసంకరజ్ఞు
తే. నమితయమకాశుప్రబంధాంకసింగ, రాజసుతతిమ్మరాజపుత్త్రుఁ బ్రసిద్ధ
సరసవేంకటరాయభూషణసుపుత్త్రు, నను బుధవిధేయు శుభమూర్తినామధేయు.

క. కనుఁగొని దయాపరుండయి, కనుఁదమ్ములఁ గ్రమ్ము నుచితగౌరవలీలా
ఘనతరకరుణరసభావముల, నను మెచ్చి రసించుచుఁ దభినవానందముతోన్. 14

సీ. వాణివేషంబున ఘనభూతిసుకుమారతను మాఘుసౌశీల్యంబు దండిసమత
యలఘుయమకానుప్రాసకలన చోరునియుక్తి, సంగ్రహమ్ము మురారికయ్యానేర్పు
నామప్రసాదంబు సోమయాజులనిత్యమంబు భాస్కరునిసన్మార్గఘటన
శ్రీనాథునిపదప్రసిద్ధధారాశుద్ధి, యమరేశ్వరునిసహస్రముఖదృష్టి
తే. నీకు గల వట్లు గాన ననేకపదవ, సదనసంచారఖేదంబు సడలువఱచి
నాకటీపేర నిజజిహ్వఁ జామకొనియె, మూర్తికవిచంద్ర విఖ్యాతకీర్తిసాంద్ర. 15

ఉ. పొల్పుగ నీయుదగ్రమతిగౌరవయోగ్యనిరూపణంబుగా
నీ వొనరింపఁ బూనినయనేకమహాకవివాఙ్మయోపకా
రాపహమైనకావ్యము మదంకితమై వెలయంగఁ జేయుము
ర్వీపలయప్రసిద్ధబుధవిస్మయదానధురంధరంబుగన్. 16

వ. అని బహుమానంబుగాఁ గర్పూరతాంబూలజాంబూనదాంబరాభరణచ్ఛత్రచా
మరాందోళికాచతురంతయానాగ్రహారాది ప్రదానంబుల బహూకరించుటయు
నేను నానందకందళితతరంగితాంతరంగుండనై. 17

సీ. నిజరూపమునకు సన్నియ దెచ్చు వేపోక్క, జెనకొందు ధ్వని హీరకళిక లమర
ఘనయాంతరాలక్ష్యసహజతేజములైన, లక్షణావైదూర్యలక్ష్మ లలర
రసులతోఁ దలఁదూఁగు రమణీయరసవిశేషములను గారుత్మతములు మెఱయ
గుణసువర్ణసమైకకల్పితస్థితిఁ దాల్చి, నాయకనాయకోన్నతులు వెలఁగ
తే. నిల నలంకారనికరంబు లిరవుకొలిపి, కమలభవగేహినీపరిష్కారణకరణ
యోగ్యములుగా నొనర్చినభాగ్యనిధుల, భామహాదుల ననిశంబు ప్రస్తుతించి. 18

క. వారిప్రసాదమున నలం, కారము ధ్వని లక్షణాదికారరసాలం
కారము నొనర్తు నాంధ్రన, చోరచనచమత్క్రియాఫణితిశోభితమతి నై. 19

తే. అసదృశరసప్రధానశబ్దార్థములును, రీతులును వృత్తులును నలంకృతులు గుణము
లాది యగులక్షణంబుల నలరఁ గావ్య, సరణి యంచు రలంకారసారవిదులు. 20

క. ఈకావ్యలక్షణంబు ల, నేకులు దొల్లింటిపెద్ద లేర్పఱిచిన సు
శ్లోకనృపచరితనుతి దీ, పికలనము నభినవాంధ్రకవిత ను నగుటన. 21

వ. ఏతత్ప్రబంధబంధురావ్యాజ కావ్యాలాప లక్షణ కృ[illegible] ప్రసంగ సంగ్రహణ
నిర్వాహణకృత్యంబున నిత్యంబు నత్యంతకృతానుసంధానుండ నై.

క. బంధురతరప్రబంధుల, బంధములకు నంతకీర్తి[illegible]ప్రదముల్
రంధన్యగ్రంథములను, సుం[illegible]నవసత్య [illegible]నములన్. 23

సీ. రామాయణాదికగ్రంథంబు లనవద్య, నైత్య[illegible]నల నన్నిటికిని [illegible]
నై శేషికాదినానాశాస్త్రములు [illegible] ప్రతిపాదనమున సన్నుతి [illegible]
సంధ్యాదిమంత్రము ల్[illegible] [illegible] [illegible] లగుచుఁ
బలుక [illegible]టికిఁ [illegible]మిన్కులను బర, బ్రహ్మగోచరము[illegible] [illegible] గాంచె

తే. ననినఁ గావ్యం బమేయనాయకవికృతి, రస్వరూపనిరూపణ[illegible] యగుట
వేఱ వివరింప నేల బంగారమునకుఁ, [illegible] రత్నాలహార యబ్బుటయు [illegible]. 24

శా. వేదంబుల్ నృపశాసనంబులు సుహృ[illegible]పనంబు ల్పు[illegible]
ణాదిగ్రంథము లంగనాజనవిలాసాలాపలీలాసము
త్ప్రాదుర్భావము [illegible] కావ్యములు కర్తవ్యోపదేశప్ర[illegible]
వాదప్రక్రియ లెన్నఁ గావ్యము[illegible] ల్వర్[illegible]గా [illegible]. 25

మ. పరమజ్ఞానలతాలవాలము జగత్ప్రి[illegible]
గరచంద్రోదయ మిష్టసంఘటన [illegible]
బుర కాగ్వ్యాద[illegible] బు[illegible]
స్వరసాస్వాదరసాయనం బనినఁ గావ్యం [illegible] సామాన్యమే. 26

క. కావున [illegible]విధసుగు[illegible] కావ్య[illegible] నవర
త్నవేల[illegible]క, [illegible] నవ[illegible]నాయకు[illegible]. 27

వ. అని యూహించి [illegible] [illegible]
బనసుం బై [illegible] గొండకున్న [illegible] నృసిం
హనృపాలాగ్రణి [illegible] [illegible]
మనమునఁ గావున [illegible] నాయకుని [illegible]. 28

నేరాజురత్నోపహారానుభవభూతి, రుద్రు నెమ్ములదండ రోయ మానె
నేరాజుకాంచనాగారారచనకేళి, ధవునకు గిరు లెక్కసాటు మానె
తే. జలధి దేవేరిఁ గావేరి జనులు సూడ, గుండ నాచ్ఛాదన మొనర్చి నాఁటిపు మెఱయ
నుభయతటములఁ దరుపఙ్క్తులనిచె నెన్న, వాలుఁ డతఁ డొప్పుఁ గరికాలచోళవిభుఁడు
చ. అతఁడు మహాదిగంతవిజయం బొనరించి సురాద్రియౌల ను
న్నతనిజమీనలాంఛన మొనర్చుటకై గిరిరాజుఁ ద్రిప్ప న
ప్రతిమతదీయదోర్యుగళరక్షితమితావలశృంగసంగతా
మితజనరూఢి నేఁడును భ్రమించుఁ దదగ్రగతిన్ గ్రహావళుల్. 36
తే. శ్రీలఁ జెలువొందు నాకలికాలచోళ, కుంభిని నాకనకులమున సంభవించె
ఘనఖని శోణి రత్నంబు గలుగురీతి, భోగసౌభాగ్యసురరాజు పోచిరాజు. 37
సీ. తనకీర్తికరవాహిని యీడుగామికి, నమ్మహానదితోడఁ [illegible] సాక్షి
తనప్రతాపస్ఫూర్తి కినువేఁడి సరిగామి, కలినిబింబము మాయుటలు సాక్షి
తనస్థైర్యమహిమకుఁ గనకాద్రి ప్రతిగామి కనుటఁ గాఁపున్న గోత్రాలు సాక్షి
తనకాంతికి మృగాంకుఁ డెనగామి కలనితో, సరిపోత్తు [illegible] సాక్షి సాక్షి
తే. గాఁగ విలసిల్లు ననుపమ [illegible] శ్రీగరిమ, పరిత న్యసపక్ష కీర్తిఁ [illegible]బంతి యనఁగ
రాజమృగరాజు వైభవరాజరాజు, భూరి [illegible] పోచిరాజు. 38
క. ఆపోచిరాజు [illegible], ధాపారావారమునకుఁ దారాపతియై
యే పొంపుఁ దిరుమల [illegible] శ్రీపాలుఁ డనంతకీర్తినితో [illegible] వెలుఁగెడె. 39
సీ. రక్షించినాఁడు హిరణ్యధారావృష్టిఁ, జనులఁ దుర్గ్రహసంఘాతచాతకముల
శిక్షించినాఁడు దుర్గ [illegible]క్షేయపవిఘారఁ, బ్ర[illegible]పక్షగిరిలక్షపక్షగిరుల
వీక్షించినాఁడు సద్విగ్రహ [illegible], సదనంబుఁ గదనంబు సరియకాఁగఁ
బోక్షించినాఁడు సంపూర్ణదయాధార, [illegible] పాపుల మీఁద
తే. నతఁడు రాజన్యమాత్రు [illegible] యపగశిఖరి, చరమగహ్వర [illegible] బంహిష్ట [illegible]మిర
పటలపాటనపటుసహభాస్వరుఁడు, రాజసుల సీమ తిరుమలరాయసామి. 40
క. ఈరాజశిఖామణికిన్, [illegible] తనయులు [illegible] తిప్పవిభుఁడు గం
భీరగుణాంభోరాశి యు, నారక్తపరాయుర్తి [illegible]. 41
వ. అందగ్రజుండు.
సీ. తనజయస్వాభిమానమునసులు వైరి [illegible], [illegible] పక్షతల [illegible]
దనశిలీముఖము [illegible]
దన తేజము [illegible]
దనవాహిని [illegible]

సరి వచ్చు భూకాంత సకలప్రజాభార, పూర్ణాసహత్వంబుఁ బూన కున్న
రూపింపవచ్చు నరుంధతి నేప్రౌఢిఁ, దనయల్పభావంబు దాల్ప కున్న
తే. నిమ్మహాసాధ్వి కని జను లెల్లఁ బొగడ, నలరు నోబక్షితీశు నర్ధాంగలక్ష్మి
బాంధవావనధుర్యవైభవకదంబ, లలితసద్గుణనికురుంబ లక్కమాంబ.

క. పౌలోమికి నింద్రునకు మ, హాలలితాకృతి జయంతుఁ డాత్మజుఁ డైన
ట్లాలక్కమాంబ కోబన్నృ, పాలునకు నృసింహధరణిపతి జనియించెన్. 91

సీ. కాశ్యపి తానాఁటఁ గశ్యపోద్భవుఁ డైన, కాకోదరస్వామిఁ గలయు టెట్టు
ధాత్రి యాతనపయోధారచేఁ బెరిగినఁ, గమఠకులాధీశుఁ గవయు టెట్టు
తగ శేషు నగువేళఁ దక్షకఁ బగఁ ధరా, ధరశిరోమణిఁ గూడఁ దలఁచు టెట్టు
తనక యావిర్భవించినపంచనామహా, క్రోడంబుతోఁ గూడి యాడు టెట్టు
తే. నగవుగాఁ దఁచు ఫణికూర్మధరణిధరవ, రాహభూధారముల మాని యవనికాంత
తనభుజాదండమున నుండఁ దనరుచుండు, సదసద్గుణహారి నోబయనరసశౌరి. 92

క. ఆతఁ డిల రామయామాత్య, క్షితిపతిసత్పుత్త్రుఁ డెగడ్డ చెలువొందుగుణా
న్వితుఁ డగుతిమ్మలధాత్రీ, పతితనయం దిరుమలాంబఁ బరిణయ మయ్యెన్. 93

సీ. పాలుపడు నేసాధ్విభుజవల్లి యక్షిణీ, సత్యయే గరితవాచావిశుద్ధి
జనకనందిని యేవిశాలాక్షిమతిరేఖ, భద్ర యేమగువశోభనవినీతి
యనసూయ యేకుటుంబిని దృష్టి సద్వైభవం, గిరిజ యేశుభాంగ లలితరీతి
స్మృతి సుదక్షిణ యేసతీవ్రత కరుణసం, పత్కాంత యేయింతి భవ్యమూర్తి
తే. యట్టిగుణధన్యయై తనయాత్మ యెల్ల, నఖిలపతిదేవతాసంగ్రహం బనంగ
నలరు నరవీరపల్లి తిమ్మావనీంద్ర, శరధిసంభవపల్లియై తిరుమలాంబ. 94

తే. ఆమగువయందు నరసింహభూమివిభుఁడు, నసిక సారంగరాజు శ్రీరంగరాజుఁ
గనియె ననఘునిదేవకీకాంత యందు, ఘనుఁడు వసుదేవుఁ డచ్యుతుఁ గన్నపగిది. 95

క. అతఁ డుభయవంశపావనుఁ, డితఁ డన బాలార్కవిజయహేమాకవిధా
సితకీర్తియు నమందమద, స్మితసంఘాతమును దాల్చె శ్రీరంగజితుఁ డై. 96

సీ. ధృవతఁ దెసాఁప నేర్చిన నాఁటనుండియు, శత్రులమీఁదఁ జేఁ జాఁప నేర్చె
ననయంబు నడుగు వెట్టిన నాఁటనుండియుఁ, బరిపంథులమీఁద నడుగు పెట్టె
నానతము గ్రహించు నాఁటనుండియు దైత్య, కులయశోభనవిభవముల గ్రసించె
నవపాంసుగతిఁ జెందు నాఁటనుండియు ఖలా, భీలధాటీపాంసుకేళిఁ జెందె
తే. నిలువ నేర్చిన నాఁటనుండియు విరోధి, నృపతిసేనాపతుల గెల్చి నిలువ నేర్చె
నగసవిభుని సిరంగభూనాథవిభుఁడు, ప్రబలెఁ బ్రబలుఁడు మనుజుఁడు ప్రబలగలఁడు.

వ. ఈకుమారనారాయణుం గాంచినరాజన్యపుంగవునకు. 98

క. ఏతాదృశగుణమణికిఁ, గాతలపరిపూర్ణకీర్తిరమణికి జలధి
వ్రాతన్నుతధరణీభరణాస, మాతతనిజభుజభుజంగమగ్రామణికిన్. 99

క. ధన్యునకుఁ దరణికులమూ, ర్ధన్యునకు నిజప్రధానిరత్నసదాన్యం
మన్యున కరాతినృపపర్జన్యనిబంధనవిశేషశతమన్యునకున్. 100

క. అజరగజరజతరజనిక్ర్పు, దజతనుజద్యుకుజపురగజదభుజగగజపు
గ్ప్రిజవిజయినిజ యశోమయ, సుజనసుతధ్వజున కధిక శోభానిధికిన్. 101

క. గండరగండని కఖినను, మండలికాఖండమన్నెమార్తాండునకుఁ
జండప్రతాపపిహితా, జాండునకుఁ లోభిమన్నియరగండనికిన్. 102

క. లక్ష్మాంబానందనునకు, దిక్కాంతాచికురనికరదీపితసుమ
ప్రక్రాంతదంతురయశో, ధక్కానిధ కహితకరిఘటాభీమునకున్. 103

క. గాధేయగోత్రసనుధు, రాధేయున కఖిలసుకవిరాజికశాధా
రాధేయదానవిద్యా, రాధేయునకును ధరామరవిధేయునకున్. 104

క. గర్వితబరీదసేనా, సర్వస్వహరానివార్యశౌర్యునకు సమి
ద్దూర్వహనపాదభయదా, ఖర్వమహావిజయభేరికాబాంకృతికిన్. 105

క. పీనవమల్యాస్థాపన, మానిలక నణాప్రసంగమానంగిధ్యునకుఁ
ధీనిధికి నృహరిచరణా, ధ్యానవిధానావధానధౌరేయునకున్. 106

క. తొరగంటి దుర్గరాజ్య, స్థిరసింహాసననివాసదీక్షానిధికిఁ
బరయంత్రమత్స్యభేదన, బిరుదోద్దండునకు గండభేరుండునకున్. 107

క. ప్రతిదినకనకపసంతా, ర్జితకృతికాంతునకుఁ దురగరేవంతునకుఁ
గ్రతుపురనారాయణగృహా, వితతప్రాకారఘటనవిఖ్యాతునకున్. 108

క. అరుణారుణకరుణారస, పరిణామసమగ్రనయనపద్మాభునకుఁ
శరణాగతభరణాపర, నరసింహున కోబశౌరినరసింహునకున్. 109

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పం బూనినయిమ్మహాలంకారప్రబంధం
బునకు నాదికారణం బగునాయకగుణంబులం బఖివర్ణించెద. 110

నాయక గుణములు.

క. కులము మహాభాగ్యము నుం, జ్వలయౌవనము ధారణ మహోవిశాలత ధర్మా
కలనయు వైదగ్ధియు నన, నలనాయకగుణము లమరు నివి యోగ్యులతున్. 111

తే. కాంతుఁ డపరాధి యైన నాకారగుప్తిఁ, బరఁగి రతివేళ నలయించుఁ బ్రౌఢధీర
తాడనోగ్ర యధీరయుదగ్రకుటిల, ఫణితిఁ జూపు నయాఖ్యధీర నేర్పు తువరుస. 30

మధ్యధీర—

ఉ. మోహఘనఘర్మశీకరసమూహము గానఁగ నయ్యె నిప్పుడా
రామవిహారకేలిని ధరంపడినాఁడవో నన్నుఁ బాసి యీ
శేమదనాస్త్రసూనములవేఁగితో నీయురమెల్లఁ దద్వ్రణ
స్తోమము సోఁకి యున్నయది చొప్పడఁ గాంత యొఱుంగఁ జెప్పుమా.

మధ్యాధీర—

శా. చాలుం జాలుఁ బిసాళిసేఁతలు పదాబ్జాతంబుపై మాటికిన్
వ్రాలం బోకు ధవత్ప్రియానఖవిమిశ్రం బైననీవక్షమీ
నీలస్థాపితకుట్టిమం బొరసిన న్వేధించు లే లెమ్ము నీ
బాలాసంగమసౌఖ్యవైభవము నూప న్వచ్చితే యిచ్చటన్. 32

మధ్యధీరాధీర—

చ. పలుకక పటంచు నెమిటికి బొమలఁ బెట్టెమ కాంత నీవయిం
దెలియఁగఁ దప్పు లేమికిని నిన్నఁ జాలక యూరకుండినం
బలుములు సాపరాధుగతిఁ బల్కెద వెన్నఁడు దప్పు నీయెడం
గలుగునె యంచు నించెఁ దెలిగన్నుల నీరు లతాంగి యంతటన్. 33

ప్రౌఢధీర—

చ. హితమతిఁ భూర్తభర్త కెదురేగెడు నేర్పున నేకపీఠసం
గతి వారియించి పల్కుటయుఁ గ్రక్కున నెచ్చెలి కూడిగంబులం
జతురత నేర్పుచందమున జాఱఁగఁ ద్రోచి యతిప్రగల్భ యా
సతియుపచారగౌరవము సల్పెడునట్లు వహించుఁ గోపమున్. 34

ప్రౌఢాధీర—

చ. పసనిఁ గృతాపరాధుని సవారణవారణయానయానునం
గెరలి భుజాగుణంబున బిగించి పతం సితసారసంబునం
గరము దమింపఁగాఁ దొడఁగెఁ గాంతునిసాంత్వనశీల లోక్తు లాం
తరనిజకోపతిప్తఘృతధారక కారణవారిధారగాన్. 35

ప్రౌఢధీరాధీర—

చ. బొమముడిపాటు జం కెనయుఁ బూని పురంధ్రులు సాపరాధు లౌ
రమణులు వేడుకొన్న నను రాగము దాల్పను రట్లు గాదు మ

విప్రలబ్ధ—

చ. ఎనయఁగ నీనివాసమున కే నరుదెంచెద నంచు నాపయిం
గనుఁగొన నిక్కపుం బ్రియము గల్గినవాఁడునుబోలెఁ బల్కి యీ
మనికికి రాక తక్కినను మానెదుఁ గాక మదీయదృష్టికిం
బనుపడి మ్రోల నున్నగతి మాయలు సేయఁగ నేల భర్తకున్. 45

ఖండిత—

చ. నృపులకు నెల్లవారల భరించుట యోగ్యము గాన నేఁటిరే
యపరిమితోత్సవంబునఁ బ్రియాసదనంబుల కేగి యేగి యీ
నెపమున మద్గృహంబునకు నీ వరుదేరఁ బ్రభాత మయ్యెఁ గా
కిపుడు నృసింహ నీపయి నొకించుక వంచనలే దెఱుంగుమున్.

కలహాంతరిత—

ఉ. ఆనఁగ రానికోపమున నప్పుడు కాంతుని ధిక్కరించుచో
మానసురాగ్రహాగ్రహము మానుపలే కపు డేఁడుఁ బోయెనో
యీననవింటిదంట యపు డేఁపఁ దొడంగె భవిష్యదగ్ధము
గ్లాననినామనంబునకుఁ గావలె నిట్టి విషాదవేదనల్. 47

ప్రోషితభర్తృక:—

చ. చిరయశయోబభూవనునృసింహభవద్రిపుభామకౌననాం
తరమున కేగి యందు నిజనాథునిఁ గానక మన్మథార్తయై
వరునిసరోజపత్రమున వ్రాయునెడం గరము ల్సెమర్పఁగా
వరయ నిజాంగకంబె పగ యయ్యె నటంచుఁ దలంచు దైవమున్. 48

అభిసారిక—

ఉ. నాతిమదిం బ్రియాభిసరణం బొనరింపఁ దలంచె దీవు చం
ద్రాతపసాంద్రదీధితు లజాండకటాహము నిండఁ బర్వఁగా
నీతలఁ బెట్టు గూడు రమణీవలె నే నొకనన్నెఁ గాఁగ ము
క్తాతతులుం బ్రసూనములు బొల్పు మలందుము గంధసారమున్. 49

క. ఈయెనిమిదిభేదంబులఁ, బ్రేయసులు పదాబ్జ్వయం బ్రభిన్నాత్మికలై
యాయతగతి నిల నూటిరు, వైయెనిమిది భేదములును కలుగు నెలమిన్. 50

క. ఇల నీసంఖ్యలఁ దగుసతు, లల యుత్తమమధ్యమాధమాభిఖ్యలఁ జె
న్నలరఁగ మున్నూఱెనుబది, నలువురు నాయికలటంద్రు నవరసరసికుల్. 51

క. కారణ మైనవిభావము, చేరస ముత్పన్న మైనc జెలcగెడిదానం
బ్రారూఢకటాక్షాదిక, మారయ ననుభావ మయ్యె నది యెట్లన్నన్. 34

చ. అలసాలోలము లై యచంచలము లై యాకేకరాగ్రంబు లై
యలఘువ్రీడము లై యనిందితము లై యానందపూర్ణంబు లై
సులభాసూయము లై సుతీక్ష్ణగము లై సువ్యక్తరాగంబు లై
చెలువం బొందెడుచూపు లింతి నెఱపెన్ శ్రీనారసింహేంద్రుపైన్. 35

క. పరగతసుఖదుఃఖాదుల, నరయుcగ భావించి యట్లు యలరుట సత్త్వ
స్ఫురణము తద్భవభావము, లరయcగ సాత్త్వికము లయ్యె నని యెట్లన్నన్. 36

ఉ. స్తంభ మచంచలత్వ మవశత్వ మగున్ ప్రళయంబు దృగ్జలో
జ్జృంభణ మశ్రు వౌc జెమట స్వేదము గద్గదవాక్యవైఖరీ
గుంభము నిస్వరత్వము తగుం బులకం బన రోమహర్షణా
రంభము కంప మౌ వడcకు రాముకుc బాండురుచుల్ వివర్ణతల్. 37

క. తలcపcగ రసకార్యము లై, జలజాక్షులయందుc బొడము సాత్త్వికభావం
బుల కెనిమిదింటి కేర్పడ, నలరింతుం గడcకతో నుదాహరణంబుల్. 38

స్తంభము.—

చ. కలికి నృసింహభూవరునిc గన్గొని నిశ్చలగాత్రవల్లి యై
యలరు విలాసచేష్ట్ల లోలయం గలయంగ నటింపc జేయు నా
వలపులసూత్రధారుc డనవద్యనృపాకృతిc జూచి తాను ని
శ్చలత వహింపcగాc గదలc జాలనిజంత్రపుబొమ్మయో యనన్. 39

ప్రళయము.—

ఉ. ఇత్తటి నీతలోదరి వహించె నచేతనవృత్తి శారదా
చిత్తనుc జూఱగొన్న నరసింహుడు నేcడు నియోగపాండువా
గుత్తపుగుబ్బలాcడి పలుకుంజవరాలివలెం జెలంగcగా
నిత్తరళాక్షిచిత్తము నహీనరసోన్నతిc జూఱవెట్టెనో. 40

చ. మగువకు నంగజానలసమగ్రము లౌనులివేcడియూర్పుపుం
బొగ లెగయ న్జనించుగతి ముత్తెపుcజిప్పలc బోలు ఱెప్పల
న్నెగడునుదశ్రుపూరములు నేత్రసరోరుహనాళిచాతురిం
డిగియె నృసింహ యింకc దరుణీమణిc గౌcగిట నాదరింపుమీ. 41

స్వేదము—

చ. పతికిc జెమర్చె మేను జలజాతదళాక్షి చతుస్సముద్రము
ద్రితవసుధాధురంధరుని శ్రీనరసింహుని భావవీథిలోc

క. అల తద్ధితములయందుం, దెలియ వతిప్రత్యయంబు తెలుఁగున లేమిం
గలిగినకల్పప్రత్యయ, ములరుచు నయ్యర్థియందు నది గనుపట్టున్. 11

ఉ. కావునఁ బూర్ణపంచవిధ కల్గొన లుప్తయు సామ్యధర్మ మీ
ఠావిధిఁ గూర్ప కన్నరయెడ శ్రౌతియు నార్థియునై యథోక్తసం
భావనవాక్యయుక్తయును సమస్తయు వాక్యసమాసతద్ధిత
శ్రీవిశదాత్మయై ధరణిఁ జెన్నగు నాయకసంఖ్య నెట్లనన్. 12

సమాసగతపూర్ణార్థి.—

క. ఈవియుఁ జల్లఁదనంబును, గేసలసౌందర్యగుణము గిలికొనఁగఁ గళా
భావుఁడు వైనన్ృసింహా, త్వాపల్లభుఁ డమరుఁ బూర్ణచంద్రోపముఁడై. 13

వాక్యగతపూర్ణార్థి.—

క. వెలయుఁజపరాంగ్రస్తలఁపుల, పలఘను నిలుపంగఁ జాలు పరరూపమునం
జెలఁగుచు న్ృసింహుఁ డలరుల, విలుకానికి సాటి యయ్యె విశ్రుతలీలన్. 14

తద్ధితగతపూర్ణార్థి.—

క. ఏయెడల నియ్యనియ్యని, గాయలు గాచిన నృసింహుకర మర్థులకుం
బాయనివేడ్కఁ ఫలించుచు, నాయతగతిఁ గల్పకల్పమై విలసిల్లున్. 15

వాక్యగతపూర్ణశ్రౌతి —

క. దివిజుఁడును భువిజుఁడు భుజంగము, భువనంబును నిండి విమలభూరిప్రభతో
దివిజేంద్రతటినియో యన, నవిరళగతిఁ బోల్చు నీదుయశము నృసింహా. 16

సమాసగతపూర్ణశ్రౌతి.—

క. కరముల శంఖము చక్రము, నిరవుగ నురమందుఁ జెంది యిందిర దనరన్
హరివలె వెలయుదు శౌరా, నరసాహసయోబరాజు నరసింహనృపా. 17

పంచవిధానుపాత్తధర్మలుప్తోపమలు.—

శా. నీదోఃఖడ్గమహీంద్రుఁడో యనఁ దగు న్నీదివ్యతేజోభరం
బాదిత్యుండనుబోలెఁ బోల్చు భవదీయాలాపము ల్వల్లకీ
నాదబ్రహ్మము సాటి నీకరము మందారోపమానంబు నీ
ప్రాదుర్భావము సాధువాభ్యుదయకల్పంబౌ నృసింహాధిపా. 18

అనుపాత్తోపమానలుప్త.—

సీ. జలదంబుగతి నిచ్చి వెలవెలఁ బోఁడక, కలశాంబునిధిరీతిఁ గసుదకొనక
యాగ్రమ్రాన్వలె ఫలంబడి జిగి దప్పక, సురభికైవడిఁ గోలు పరసి యీక
కపులారివలె నిచ్చి క్రమ్మఱఁ జీకోక, బలిమాడ్కి నర్థిచే భంగపడక
చండాంశుసుతుపోల్కిఁ గుండమాంగ్పలు గాక, వాసవమణిభాతిఁ బ్రాసమంద
తే. కొసఁగ నేర్తువు రూఢకప్రోద్యమును, ఘనుఁడు తానూన దానవిద్యానిరూఢిఁ
బొసఁగ నీతోడ నెవ్వానిఁ బోల్ప వచ్చు, సరసగుణహార యోబయవరసుధీర. 19

అనుపాత్తవాచకలుప్త.—

సీ. దర్పితాహితనృపోత్తములు ని న్నెదిరింపఁ, గలరె ధీరోత్తమగండబిరుద
విమతకీర్తిప్రతాపములు నీచే నను, కట్టునే యుభయరగండబిరుద
యరివధూతాటంకగరిమంబు నీచేతఁ, గలుగునే గండభేరుండబిరుద
పరిపంథిగంధసింధురపంక్తి నీమ్రోల, నుండునే గండభేరుండబిరుద
తే. యరుణపరిణతధామ రామాభిరామ, రమణీయకనిర్జితప్రసవబాణ
బాణసాహిత్యపరిపాకపాకవైరి, విభవసౌభాగ్య యోబభూవిభునృసింహ. 20

తే. అరుణపరిణతధామ రామాభిరామ, యనెడిచో భానుకైవడి నలరుకాంతి
పంక్తి గలవాఁడు రామునిపగిదిఁ బొల్చు, వాఁడు ననువాచకం బవినిశ్చితంబు.

అనుపాత్తవాచకధర్మోపాదానలుప్త.—

సీ. ఇటు చేసి తేజీల నెనయు మిన్నులఁ దేరి, జోను పుట్టినకొండఁ జూచినాఁడ
నిటు నేల జేజేల కెలుకైన చెంగావి, నుధసంజఁ దగుకొండఁ జూచినాఁడ
నిటు కోడెరాతు మైనిడ్డ సొమ్ములమేఁత, సొంపు లీనెడుకొండఁ జూచినాఁడ
నిటు నల్లదేవరయింట నంటిన తెల్ల, జోటివా యనకొండఁ జూచినాఁడ
తే. నిందు నదుగను నీతోడియీడువానిఁ, గడకతోఁ గానఁగానను గాన నమచు
నిక్క మేబాస కైనను నిల్చువాఁడ, నరనుతాటోప యోబయనరసభూప. 22

అనుపాత్తవాచకధర్మోపమానలుప్త.—

మ. మహితప్రాభవమానధుర్యమితవాఙ్మర్యాదమీనాంకవి
గ్రహముఖ్యాన్వయమూర్తిశౌర్యరసమేఘత్యాగమైత్రీరఘూ
ద్వహమేధాన్వితమాక్తికౌఘరణమంత్రప్రౌఢమస్త్రాగ్రస
క్తహరిశ్రీచరణాబ్జవర్ధిలు గుణాధారా నృసింహాధిపా. 23

తే. అలర మీనాంకవిగ్రహుం డనెడిచోట, నిందు మీనాంకుమైవలె నిండు మీఱు
విగ్రహము గల్గువాఁ డన వెలయు సామ్య, వాచకోపమానంబు లనూచితములు.

క. ద్వివిధం బగుసాధర్మ్యము, భువి నుపమానోపమేయముల కొక్కటి యై
తవుటయు రెంటికి ద్వివిధం, బవుట యన ద్వితీయగతియు నలరు ద్వివిధ మై. 25

క. క్షితి నేకార్థము శబ్ద, ద్వితయంబున సంఘటింప వెలయును వస్తు
ప్రతివస్తుత యగుబింబ, ప్రతిబింబత యర్థశబ్దపార్థక్యమునన్. 26

వస్తుప్రతివస్తూపమ.—

క. అవనిఁ బరిష్కృత మయ్యెన్, రవిసంశం బోబశౌరినరసింహునిచే
దివిచరతరుభూషిత మై, నవనవగతిఁ బొల్చు నందనవనం బనఁగన్. 27

గుణాభావఫలోత్ప్రేక్ష.—

చ. తెగువరి యై చెలంగుభవదీయకృపాణము వైరికోటితోఁ
దగణితదానకేలిరత మయ్యెను జీవన మీ దటన్న లో
భగుణము లేమికిం బలె విపక్షనృపాలుర కెల్ల జీవనం
బొగిఁ దృణవృత్తి నిచ్చువిజయోన్నత శ్రీనరసింహభూవరా. 88

ద్రవ్యస్వరూపోత్ప్రేక్ష.—

సీ. నటలెకా నొకకొంత చాలఁగ పొగడంగ, బాహుదర్పోష్మ యుంపగ లోక
జనన మెంచినఁ బ్రదోషంబుపొ లోట మా, టికిఁ బుట్టినట్టి నోటికని టలా
నెతిఁ జిన్నవాని కెన్నిక గానితనబల్మి, ద్వేషిఁ గన్నను నోగు గుంటిదుకొనుట
పాటింప నోరి బొబ్బాట మేపడిగాని, సూర్యాలులో బుసకొట్టు సుదుట
తే. కోదవ దన కంచుఁ గ్రమ్మఱ నుదితుఁ డైన, యల్లనరసింహుఁడును బో లెనసమసమర
స్పృమరఘోరప్రతాపుఁ డై చెలఁగు ధార, నరసగుణపేరిగ యోబయనరసనృప. 89

ద్రవ్యాభావస్వరూపోత్ప్రేక్ష.—

సీ. పాగ డొందుచదలేటిపొందామరలు గోసి, శిగసులనొటిపు గాఁ జెరుపువాగు
చలిదేఱుకల్పకాసవరసంబులకుఁ ద, తో ఁ దికంబుల తావి గూర్చువారు
వేల్పుఁగన్నియల నేవేళ దేశీయంపు, బిట్టుఁ జేతుల గంసి పట్టువారు
నమరునే జాజల్లులగు నని చేసితా, పసులకూర్చము లూష్పఁ బఱుగువారు
తే. నగుచు భవదసివిదళితయనసనృపతు, లహరహము రాయిడి యొనర్ప నసుగపురము
వాసవుఁడు లేనికై నడి వఱలు చుండు, నగసుతాటోప యోబయనరసభూప. 90

ద్రవ్యహేతూత్ప్రేక్ష.—

క. నరసింహ యోబభూవరు, నగసింహాఘనద్భుజాగ్రనటదసిచే భూ
పరిచితరాహువుచేఁ బలె, నరి తేజోభానుబింబ మసహ్యాగ మయ్యెన్. 91

ద్రవ్యాభావహేతూత్ప్రేక్ష.—

చ. స్థిరబల యోబభూవరునృసింహ భవన్నవకీర్తిభూనభో
తరముల నిండఁ దగ్గు చివితానములోన విలీన మాసు ధా
శరనిధి లేమిచే బలెఁ బ్రశాంతనిరంతరతాపకారుణ్యా
తరసుఖవాస మందె మురదానవభంజనుఁ డల్ల కాలమున్. 92

ద్రవ్యఫలోత్ప్రేక్ష.—

ఉ. రాజపురందరుండ వయి రంజిలు నీ కుచిపంబు గాంగ నీ
ర్భాజితకీర్తి యభ్రగజరా జయి యున్కికిఁ గాఁగ తారకా

